నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవసమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని పలువురు ప్రజాప్రతినిధులు,వక్తలు, అధికారులు అన్నారు. భారత దేశ మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మండల విద్యా వనరుల కేంద్రాల్లో, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటాలకు, విగ్రహాలకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి,జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు.

– సాక్షి నెట్ వర్క్


చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న నాయకులు


మెరకముడిదాం: ఎమ్మార్సీలో మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓలు చంద్రశేఖర్, ధర్మశ్రీ


కొత్తవలస: ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ గోపమ్మ, తదితరులు


లక్కవరపుకోట: కేజీబీవీలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు


జామి: జామి ఎమ్మార్సీలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈఓలు జయశ్రీ, గంగరాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలు


గంట్యాడ: ఎమ్మార్సీలో బోనంగి హైస్కూల్ ఉపాధ్యాయిని యశోదరాణిని సన్మానిస్తున్న ఎంఈఓలు విజయకుమారి, వెంకటరావు


గజపతినగరం: చైతన్య భారతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈఓ మోహన్‌రావును సన్మానిస్తున్న ఎంఈఓలు, నిర్వాహకులు


చీపురుపల్లి: ఎంఈఓ కార్యాలయం వద్ద సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు


చీపురుపల్లి: రామలింగాపురంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు నీలకంఠం దంపతులను సత్కరిస్తున్న హెచ్‌ఎం పద్మ, తదితరులు


గుర్ల: మండల ఉత్తమ ఉపాధ్యాయుడు చిన్నం నాయుడును సత్కరిస్తున్న నాయకులు, ఎంఈఓలు భానుప్రకాష్, శ్రీనివాసరావు


గజపతినగరం : గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది


గజపతినగరం: మధుపాడ సాయిగౌతమి స్కూల్‌లో ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంటి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న స్కూల్ సిబ్బంది


కొత్తవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశ్రాంత ప్రిన్సిపాల్ సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు


లక్కవరపుకోట: కొత్యాడ హైస్కూల్‌లో హెచ్‌ఎం పద్మావతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు, తదితరులు


వేపాడ: వేపాడ అంగన్‌వాడీ కేంద్రం-1లో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు


దత్తిరాజేరు: మరడాం ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


గజపతినగరం: ప్రతిభ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

క్లుప్తంగా

పరామర్శ


మాజీ సర్పంచ్ కనకంను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ సోలుబొంగు కనకం కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు గురువారం గ్రామానికి చేరుకుని బాధితుడ్ని పరామర్శించారు. అనంతరం అదే పంచాయతీలో పీడబ్ల్యూ కాలనీలో ఉంటున్న గండ్రేటి రామారావు ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుమారుడు వేణును అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నేతలు వాకాడ రాంబాబు, పినిశెట్టి వెంకటరమణ, సాంబరాజు, షేక్ రహమాన్, వర్రి సత్యారావు, గంగులు, బొబ్బిలి రాము, ఎస్. వెంకటరావు, తదితరులు ఉన్నారు.

స్టూడెంట్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ


స్టూడెంట్స్ ఫెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ వెంకటరమణమూర్తి

శృంగవరపుకోట: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న భగత్‌సింగ్ స్టూడెంట్స్ ఫెస్ట్ వేడుకలు గురువారం ఎస్.కోటలో నిర్వహించారు. వేడుకలకు సంబంధించిన లోగోను సీఐ వెంకట రమణమూర్తి ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులను ఏకం చేసేలా ఈనెల 28, 29, 30 తేదీల్లో గురజాడ కళా క్షేత్రంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్ల/చీపురుపల్లి/ కొత్తవలస/వేపాడ/ శృంగవరపుకోట: విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఫీడర్లలో మరమ్మతులు, విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ అధికారులు గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. గుర్ల మండలంలో ని నాగళ్లవలస ఫీడర్, గుర్ల సబ్ స్టేషన్, చీపురుపల్లి మండలంలోని పి.కె.పాలవలస, పుర్రేయవల స సబ్‌స్టేషన్, కొత్తవలస సబ్‌స్టేషన్ పరిధి, వేపా డ మండలంలోని జాకేరు సబ్‌స్టేషన్, ఎస్.కోట మండలంలోని దొర్లపాలెం ఫీడర్ పరిధి గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం

గజపతినగరం: గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక సాయిసిద్ధార్థ జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ఏరియా ఆస్పత్రి పెథాలజీ వైద్యాధికారి బి.మైత్రేయి, సాయిసిద్ధార్థ విద్యాసంస్థల డెరెక్టర్ పెద్దినాయుడు, శారదానాయుడు దంపతులు ప్రారంభించారు. 82 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. వీరి నుంచి ఏరియా ఆస్పత్రి రక్తదాతలను కళాశాల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్, అతిథులు అభినందించారు.

సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

దత్తిరాజేరు: విజయవాడ వరద బాధితుల సహాయక చర్యల్లో కూటమి ప్రభుత్వం విఫలమైందని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆరోపించారు. వి.కృష్ణాపురంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద ముంపులో చిక్కుకుని పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు విడిచారని, ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. బాధితుల ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. మనుషుల ప్రాణాలు పోతుంటే సీఎం చంద్రబాబునాయుడు జేసీబీలు,బోట్లు ఎక్కి ఫొటోలు దిగుతున్నారే తప్ప ప్రజలను ఆదుకోవాలనే తపన లేదని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో కృష్ణా నది వద్ద రిటైనింగ్ వాల్ కట్టడం వల్ల నేడు విజయవాడలోని కృష్ణలంక తదితర ప్రాంతాల ప్రజలు బతికి బట్టకట్టారన్నారు. ఇప్పటికైనా వరదబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని, టీడీపీ నాయకులకే అందుతున్నాయని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతు సేవా కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు ఉండి రైతులకు ఎరువులు ఇవ్వక పోతే నిరసన తెలపాలని సూచించారు.

భారీ వర్షం


గేదులవానిపాలెం రోడ్డులో పడిన టేకు చెట్ల తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు

లక్కవరపుకోట/కొత్తవలస: అల్ప పీడన ప్రభావంతో ఎల్.కోట,కొత్తవలస మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఎల్.కోట మండలం గేదులవానిపాలెం రోడ్డులో టేకు చెట్లు విరిగి 11 కేవీ విద్యుత్ లైన్‌పై పడడంతో నాలుగు స్తంభాలు విరిగిపో యాయి. విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్ ప్రసాదరావు,ఎంపీడీఓ రూపేష్ అక్కడికి చేరుకొని రోడ్డుపై చెట్లు, స్తంభాల తొలగింపు పనులు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఖాసాపేట,తలారి గ్రామాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. కొత్తవలస జూట్ మిల్లు మీదుగా రాజుపాత్రునిపాలెం రోడ్డు, కొత్తవలస-సబ్బవరం రోడ్డులో కల్వర్ట్‌ల వద్ద వరద నీరు పొంగిపొర్లడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్రఅవస్థలు పడ్డారు.

'తాటిపూడి'కి అప్పారావు పేరు కొనసాగించాలి

జామి: తాటిపూడి జలాశయానికి గొర్రెపాటి బుచ్చిఅప్పారావు పేరు కొనసాగించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, పార్టీ సీనియర్ నేతలు పాండ్రంకి సంజీవి, చలుమూరి సత్యారావు, తదితరులు కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నేత, తాటిపూడి జలశయం నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మహనేత జి.బి అప్పారావు అని కొనియాడారు. గత ప్రభుత్వం హయాంలో తాటిపూడి రిజర్వాయర్‌కు జీబీ అప్పారావు పేరు పెడితే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ పేరు తొలగించాలనుకోవడం సరికాదన్నారు. తాటిపూడి జలశయానికి రైతుల వాటాగా 10 శాతం సొమ్ము ఉండాలని నిర్దేశించినపుడు.. అప్పారావు, తదితరులు జోలిపట్టి నగదు వసూలు చేశారన్నారు. అటువంటి మహనీయుడు పేరు తొలగించాలనుకోవడం, ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసినట్లేనని స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షను స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్పారావు పేరు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు నేతలు, బీసీ సంఘ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవితాల్లో 'గురుదేవా' వెలుగులు

- ఎంపీ శ్రీభరత్


దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందించిన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు తదితరులు

కొత్తవలస : దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గురుదేవా చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ కొనియాడారు. మంగళపాలెం గ్రామంలో ని గురుదేవా చారిటబుల్ ట్రస్టును ఎస్.కోట, అనకాపల్లి జిల్లా మాడుగుల ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, బండారు సత్యనారాయణమూర్తితో కలిసి ఆయన గురువారం సందర్శించారు. ట్రస్టు నిర్వహిస్తున్న సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి, క్యాన్సర్ ఆస్పత్రి భవనాలు, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాలను పరిశీలించారు. సంస్థ సేవలను ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పది మంది మహిళలకు కుట్టు మిషన్లు, పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, కాలిపర్స్, ఉపకరణాలను అందజేశారు. 100 మంది జానపద భజన మండలి గ్రూపులకు యూనిఫారం, ఐడీ కార్డులు, గజ్జెలు, 70 మంది అంధ దివ్యాంగులకు పెన్షన్లు, 200 మంది చిన్నారులకు మట్టి గణపతి విగ్రహాలు, వ్రత పుస్తకాలను అందజేశారు. ట్రస్టు సేవలకు తమ వంతు సహకారం అందిస్తామని ఎంపీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సీఎస్ఎఫ్ డీఐజీ డాక్టర్ అనీల్‌పాండే, మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పీల గోవిందసత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ 'బొత్స' రాక

చీపురుపల్లి: ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ శుక్రవారం నియోజకవర్గానికి రానున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గరివిడిలోని ఆయన క్యాంప్ కార్యాలయానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఘనంగా జెడ్పీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో–ఆర్డినేటర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను చీపురుపల్లి, శృంగవరపుకోట నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పార్టీ కార్యాలయాల్లో కేకులు కట్ చేశారు. కొత్తవలసలో కొప్పలవెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడుబాబు ఆధ్వర్యంలో వందమంది పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనాథ ఆశ్రమ పాఠశాలలో చిన్నారులు, బధిరులకు అన్నదానం చేశారు. గుర్ల మండలంలోని అన్ని పంచాయతీల క్లాప్ మిత్రల(పారిశుద్ధ్య కార్మికుల)కు దుప్పట్లు పంపిణీ చేశారు.మెరకముడిదాం మండలం సోమలింగాపురంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. శృంగవరపుకోట దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

– చీపురుపల్లి/శృంగవరపుకోట/ గుర్ల/కొత్తవలస/చీపురుపల్లిరూరల్(గరివిడి) మెరకముడిదాం/ జామి/ వేపాడ


కొత్తవలస: మహిళలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నెక్కల నాయుడుబాబు, తదితరులు


వేపాడ: నీలకంఠరాజపురంలో చినరాము నాయుడుకు కేక్ తినిపిస్తున్న నాయకులు


మెరకముడిదాం: సోమలింగాపురంలో రక్తదానం చేస్తున్న యువకులు


జామి: జామిలో కేక్ కట్ చేస్తున్నా నాయకులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


శృంగవరపుకోట: ఎస్.కోట దేవీ జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గుర్ల: క్లాప్ మిత్రలకు దుప్పట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు